# A One day National Level Workshop on “NPTEL Awareness”




## Report by Convener J.T.Pramod

A One day International workshop on“NPTEL Awareness” in association with CLASSLE is held on 4th January, 2013, organized by Madanapalle institute of technology and science. The Objective of the workshop is to increase the quality and employability of students and youth through technology and social learning. The resource person is Vinoth G - Lead - Campus Relations, Classle Knowledge Pvt. Ltd, Chennai. Dr S Varadarajan,Professor, ECE Department, S V University College of Engg attended as a Chief Guest and he had delivered a key note address on the importance of NPTEL programme. The resource person Mr. Vinoth Lead - Campus Relations, Classle Knowledge Pvt. Ltd, Chenna*i* addressed about the Programme and benefits of CLASSLE. 50 participants have registered from different colleges & actively participated in the morning session. In the afternoon session B.Tech students are participated. Every participatant has given feedback about the programme .Most of the participants have rated the programme as “EXCELLENT”. Thus I would like to thank the secretary & correspondent Sri N.Vijaya Bhaskar Choudary garu for giving me a nice opportunity to organize NPTEL.At the end of concluding session, Participants have given the Certificate of participation and Group photo to each participant and all the participants have given the feedback on the Workshop. All the participants have immensely benefited out of the talks delivered by the eminent speaker. The same was reflected in the high rated feedback given by the participants at the end of the workshop.

*RESOURCE PERSON*



**Vinoth G** - Lead - Campus Relations, Classle Knowledge Pvt. Ltd, Chennai

CHIEF GUEST



**Dr S Varadarajan** M.Tech.,Ph.D.,FIETE, **Dept. of ECE, S V University College of Engg.**

**Professor of ECE, Dept. of ECE, S V University College of Engg.,since Jan'2009.** Worked as **Principal** of S V College of Engg., Karakambadi, Tirupati, affiliated to JNTU for a period of one year during Sept'2006 to Sept'2007.

EENADU 04-01-13

## నేడు ఇంజినీరింగ్ అధ్యాపకుల సదస్సు

**కురబలకోట, న్యూస్‌టుడే:** అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఇంజినీరింగ్ అధ్యాపకులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌పీటీఈఎల్ అనే ఈసదస్సుకు శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆచార్యులు ఎస్.వరదరాజన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఇంజినీరింగ్ బోధన మెరుగుపరచుకునేందుకు ఉద్దేశించిన ఈసదస్సును ఇంజినీరింగ్ అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

E ENADU 05-01-13

## పరిశోధనలకు ప్రాధాన్యం కల్పించాలి

**కురబలకోట, న్యూస్‌టుడే:** ఇంజినీరింగ్ విద్యలో పరిశోధనలకు అధిక ప్రాధాన్యం కల్పించాలని ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల ఆచార్యులు డాక్టర్ ఎస్.వరదరాజన్ స్పష్టం చేశారు. శుక్రవారం అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ అధ్యాపకులకు 'నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్‌హాన్స్‌మెంట్ లర్నింగ్ (ఎన్.పి.టి.ఈ.ఎల్)' అనే పేరుతో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ వరదరాజన్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కువగా సైద్ధాంతికపర(థియరీ) అంశాలపైనే ఎక్కువగా ఆధారపడతారని ప్రయోగాలు, పరిశోధనలపై ఆసక్తి చూపడం లేదన్నారు. పరిశోధనలవల్ల మేధా శక్తి పెరిగి సరికొత్త సాంకేతిక పరిజ్ఞాన ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందన్నారు. నూతన ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధికి కేవలం పుస్తకాలే కాకుండా అంతర్జాలంలో 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్' (ఐఐఎస్సీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)లు అనే అంశాలు పొందుపరుస్తున్నట్లు తెలిపారు. ఈ అంశాలను విద్యార్థులకు చేరవేసి తీరిక దొరికినప్పుడల్లా సమయాన్ని వృథా చేసుకోకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో రిసోర్సు పర్సన్‌గా చెన్నైకి చెందిన వినోద్, మిట్స్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సమన్వయకర్త డాక్టర్ మురళీకృష్ణ, కన్వీనర్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ANDHRAJYOTHY 04-01-13

**నేడు జాతీయస్థాయి వర్క్‌షాప్**

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్‌పీటీఈఎల్ అవేర్‌నెస్‌పై జాతీయ స్థాయి వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్వీ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ప్రొఫెసర్ వరదరాజులు, రిసోర్స్‌పర్సన్‌గా జి.వినోద్ పాల్గొంటారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ANDHRAJYOTHY 05-01-13

# నాణ్యమైన పరిశోధనలతోనే ఉజ్వల భవిష్యత్తు

**ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ వరదరాజు**

**కురబలకోట:** నాణ్యమైన పరిశోధనలతోనే ఉజ్వలభవిష్యత్తు సాధ్యమవుతుందని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ పి.వరదరాజు పిలుపునిచ్చారు. కురబలకోట మండలం అంగళ్లు వద్దనున్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్‌హాన్స్‌డ్ లర్నింగ్ అవేర్‌నెస్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రఖ్యాతిగాంచిన ఐఎస్‌టీ, ఐఐటీలు కలసి క్లాసికల్ ద్వారా విద్యార్థులకు కావాల్సిన ఎన్నో అంశాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారన్నారు. ఇందులో సీడీవోలు, ఇంటర్నెట్, లెక్చర్‌నోట్స్ తదితర వాటిని వెబ్ ద్వారా అందించడానికి ఇంజనీరింగ్ విద్యలో కొత్తఅంశాలను ఉపయోగిస్తున్నారన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉండడానికి ప్రాక్టికల్ ఉపయోగపడతుందన్నారు. ఇంజనీరింగ్ విద్య, సైన్స్ సబ్జెక్టులో ఎన్నో క్లిష్టమైన అంశాలను ప్రాక్టికల్ మరియు ప్రాజెక్టులను ఎలా సులభంగా తయారుచేయాలో తెలియజేశారు. విద్యార్థులు ఇటువంటి అంశాలను ఆన్‌లైన్ ద్వారా ఏ ప్రాంతంలోనైనా ఉపయోగించి వారి పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఈ సదస్సు ద్వారా ఇంజనీరింగ్ విద్యలో నాణ్యత పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుత ఇంజనీరింగ్ విద్యలో మనదేశంలో సిద్ధాంతపరమైన అంశాలు తక్కువగా ఉండడం వలన విద్యార్థులకు అంశాలపై అవగాహన తక్కువగా ఉందన్నారు. వీటిని పెంచుకోవడానికి కావాల్సిన ఎన్నో అంశాలు ఉన్నాయన్నారు. అనంతరం రిసోర్స్‌పర్సన్ వినోద్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో యూట్యూబ్ అనేది మనం ఉపయోగించే వీడియో ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకున్నాం. కానీ క్లాసెల్ అనే వెబ్‌సైట్ ద్వారా విద్యకు కావాల్సిన వీడియోలుంటాయని, ఇవి విద్యార్థులకు ఎంతో ముఖ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసులరెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ మురళీక్రిష్ణ, కన్వీనర్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ వరదరాజన్